తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
12 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

## సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పరిశీలన

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్మించబడిన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ను మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కర్మాగారం పనితీరును కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. మురికి నీటిని శుద్ధి చేసే యంత్రాలు, శుద్ధి దశలు, వాటి సామర్థ్యాన్ని సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు.



శుద్ధి అనంతరం తాగడానికి లేదా ఇతర అవసరాలకు ఉపయోగించే విధంగా పంపింగ్ సిస్టమ్ ద్వారా నీటిని సరఫరా చేసే విధానాన్ని కూడా పరిశీలించారు. శుద్ధి ప్రక్రియలో నాణ్యత నియంత్రణ, పర్యావరణా నికి హాని కలగకుండా తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరాలు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలో మురుగు నీటి శుద్ధి క్రమం తప్పకుండా, సమర్థవంతంగా జరగాలని, ఏ చిన్న నిర్లక్ష్యం జరగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ కాలుష్యాన్ని నివారించడం, ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించడం మున్సిపల్ శాఖ ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఎస్ఎస్ఆర్. ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




### నేర నియంత్రణలో మహిళా పోలీసులు
## సైతం ముందుండాలి
### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ బ్యూరో (జనంసాక్షి):** నేర నియంత్రణలో బాగంగా మహిళా పోలీస్ సిబ్బంది సైతం ముందుండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపు నిచ్చారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు స్టేషన్లలో పని చేస్తున్న మహిళా పోలీస్ సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీలు, మహిళా పోలీసులకు ఎదురయ్యే సమస్యలు, పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తించే సమయంలో ఎదురయ్యే సమస్యలు, కుటుంబ పరమైన సమస్యలపై షీ లీడ్స్ - నల్గొండ బిలీవ్స్ అనే నినాదం తో నూతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సిబ్బంది పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్, రికార్డు వర్క్, సీసీటీఎన్ఎస్, టెక్ టీమ్, ఇతర పోలీస్ స్టేషన్ విధులతో పాటు బయట డ్యూటీ లు కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రాం, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీ లు, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, బందోబస్త్ డ్యూటీ లు మెన్ తో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. మహిళా సిబ్బంది కి సెల్ఫ్ డిఫెన్స్ పైన శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక, అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బీ సీఐ రాము, డబ్ల్యూపీఎస్ కరుణాకర్, ఆర్ఐ సంతోష్, సబ్ ఇన్స్పెక్టర్ లు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.



## మార్కెట్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాం
### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం పని చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో యార్డులో పనిచేస్తున్న కార్మికులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 58 సంవత్సరాలు దాటిన కార్మికులను తిరిగి పనులలో తీసుకోవద్దని నిబంధన ఉన్నప్పటికీ వారిని తిరిగి మిగతా 2లో



## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి విస్తృత పర్యటన

- నూతన గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవం!..
- శంకుస్థాపనలు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలు...
- వివిధ శుభకార్యాలలో పాల్గొని ఆప్యాయంగా ఆశీర్వాదాలు...
- పర్యటనలో సాదాసీదాగా ప్రతి ఒక్కరిని పలకరింపు..

**కోదాడ, ఆగస్టు 11( జనంసాక్షి):** కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి రెండు రోజుల పర్యటనలో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవములు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన, వివిధ శుభకార్యాలలో ప్రతి ఒక్కరిని ఆశీర్వదిస్తూ, సాదాసీదాగా పలకరిస్తూ ఆద్యాంతం పర్యటన కొనసాగించారు. నూతన గ్రామ పంచాయతీల భవనాలు ప్రారంభోత్సవం కోదాడ మండలం తొగర్రాయి



గ్రామపంచాయతీలో 20 లక్షల రూపాయల ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధులతో గ్రామపంచాయతీ భవన నిర్మాణం ప్రారంభోత్సవం ,రెడ్ల కుంట గ్రామములో ఎంజీఎన్ఆర్ఇ జీఎస్ నిధులు20 లక్షల రూపాయలతో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేశారు,

**ప్రాథమిక సహకార సంఘ గోడౌన్ ప్రారంభోత్సవం:**
నడిగూడెం మండల కేంద్రంలో 60 లక్షల రూపాయలతో నిర్మించిన పిఎ సి ఎస్ గోడాన్ని ప్రారంభించారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ:**
కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో 312 మంది లబ్ధిదారులకు 1 కోటి 11 లక్షల 76 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు.

**కోదాడ బాలుర ఉన్నత పాఠశాల పరిశీలన:**
బాలుర ఉన్నత పాఠశాలలో నిర్మాణం చేస్తున్న తరగతి గదులను, వంటశాలలను పరిశీలన చేశారు. పాఠశాలకు కావలసిన అభివృద్ధి విషయాలపై అధ్యాపకులతో మాట్లాడి తెలుసుకున్నారు.




## క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు
### సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్

**కోదాడ, ఆగస్టు11 ( జనంసాక్షి):** క్రీడలు మానసిక ఉల్లాసం కల్గిస్తాయని సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్ అన్నారు. సోమవారం కోదాడ కోర్టులో ఆగస్టు 15న సందర్భంగా న్యాయవాదుల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు పని ఒత్తిడి లో ఉంటారని వారికి చెస్,క్యారమ్స్, షటిల్ లాంటి ఆటలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. న్యాయవాదులు ఆటలు ద్వారా తమ ఒత్తిడి తగ్గించుకోవాలని, ఆటలు మానసిక,శారీరక దృఢత్వంకు,ఐక్యతకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి,కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, గేమ్స్ కార్యదర్శి బండారు రమేష్ బాబు, సీనియర్ న్యాయవాదులు వై. సుధాకర్ రెడ్డి,మేకల వెంకట్రావు, తమ్మినేని హనుమంతరావు,రంజాన్ పాషా,సాధు శరత్ బాబు, సిలివేరు వెంకటేశ్వర్లు,యశ్వంత్, ఈదుల. కృష్ణయ్య, కోడూరు వెంకటేశ్వర్లు, గోవర్ధన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపికి అనుబంధంగా పనిచేసిన ఎన్నికల సంఘం

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ**

**భువనగిరి, ఆగష్టు 11(జనంసాక్షి)**

రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్వతంత్ర సమస్త అన్న విషయాన్ని విస్మరించిన భారత ఎన్నికల సంఘం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అనుబంధ సముస్థగా పనిచేస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బీహార్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సంఘం ఘరానా మోసాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాలని ఏ పార్టీకి అనుబంధంగా పని చేయొద్దని అన్నారు. బీహార్లో భారత ఎన్నికల సంఘం చేసిన పని దేనికి సంకేతం అని వారన్నారు. భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఓటు ఆయుధమని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు జులై 27న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన పత్రిక ప్రకటనల మేరకు 7.24 కోట్ల ఎన్యుమరేషన్ ఈ నమోదు పత్రాలు సేకరించబడి రిజిస్టర్లో పేర్లు చోటు పొందాయనిన్నారు. 2025 జూన్ 24న ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్) ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు ఉన్నాయనిన్నారు. ఇప్పుడేమో ఓటర్ల సంఖ్య 7.24 కోట్ల అని చెబుతున్నారని 65.6 లక్షల ఓట్లు ఎట్లా తొలగిస్తారని ప్రశ్నించారు. ఇంత మంది శాశ్వతంగా వలసపోయారని ఎలా నిర్ధారణకు వచ్చారని ఎన్నికల కమిషన్ను ప్రశ్నించారు. ఈ వ్యవహారం చూస్తుంటే ఎన్నికల సంఘం బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తూ దేశంలో బిజెపి అన్ని రాష్ట్రాలలో అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక పోషిస్తుందని ఆరన్నారు. బీహార్ రాష్ట్రంలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో 0 ఇంటి నెంబర్లతో 2.92లక్షల ఓటర్లు ఉన్నారనిన్నారు. బిజెపి దేశంలో అధికారంలోకి రావడానికి భారత ఎన్నికల సంఘాన్ని ఒక పావుగా ఉపయోగించుకొని అధికారంలోకి రావడానికి ప్రజలను మోసగిస్తూ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇటీవల కాలంలో జరిగిన మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ఈ తంతే కొనసాగిందని ప్రజలు చర్చించుకుంటున్నారున్నారు. బీహార్ లో జరిగిన ఓటర్ల అవకతవకలపై విచారణ చేపట్టాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, వనం రాజు, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, కమిటీ సభ్యులు అబ్దులాపురం వెంకటేష్, వల్దాస్ అంజయ్య, నాయకులు లావుడియ రాజు,ఈర్ల రాహుల్, వేముల నాగరాజు, బుగ్గ ఉదయ్, మైసోల్ల నరెందర్, సతీష్, మహేష్,నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాయిపై వ్యవసాయ పనిముట్లు

### ౦ఏఈఓలకు దరఖాస్తు పత్రాలు అందించాలి ౦మండల వ్యవసాయ అధికారి శివరాంకుమార్

**మాడ్గులపల్లి, ఆగస్టు 11(జనంసాక్షి):**
వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా (ఎస్ఎమ్ ఎ ఎమ్)సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజెషన్ పథకం కింద ఎస్సీ,ఎస్టీ,రైతుల తో పాటు మహిళా రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం రాయితీ పైఅందించేందుకు వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మాడ్గులపల్లిమండలవ్యవసాయాదికారి యం. శివరాంకుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రైతులకు రైతుపై అందించేందుకు బ్యాటరీ స్ప్రేయర్లు: -275 యూనిట్లకు గాను జనరల్ -209,ఎస్సీ-47, ఎస్టీ-19,పవర్ స్ప్రేయర్లు:35 యూనిట్లకు గాను జనరల్-27, ఎస్సీ-6, ఎస్టీ -



2,రోటోవేటర్ : 16 యూనిట్ల కుగాను జనరల్-12, ఎస్సీ-3, ఎస్టీ-1 సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ :- 4 యూనిట్ లకు జనరల్-3, ఎస్టీ-1,డిస్క్ హారో/కల్టివేటర్ /ఎం.బి ప్లౌ/చక్రాలు: -15 యూనిట్లకు గాను జనరల్-12, ఎస్సీ-3,.బండ్ ఫార్మర్: - 2 యూనిట్లకు జనరల్-2,.బ్రష్ కట్టర్: - 3 యూనిట్లకు, జనరల్ -2, ఎస్సీ -1,.పవర్ వీడర్ :-2 యూనిట్లకు జనరల్ -1, ఎస్సీ -1,,పవర్ టిల్లర్: -2 యూనిట్లకు ,జనరల్ - 2, మేజ్ షెల్లర్:-1 యూనిట్ జనరల్ -1,స్ట్రా బెలర్: -2 యూనిట్లకు జనరల్ -2, ఎస్సీ -1 లకు కేటా యించడం జరిగింద న్నారు. మాడ్గులపల్లి మండ లంలోని ఆసక్తి గల రైతు లు ధరఖాస్తు ఫారం, తో పాటు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్.సీ జిరాక్స్ (ట్రాక్టర్ సంబందిత పనిముట్లకు మాత్రమే), రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటో తో వీలైనంత త్వరగ తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారు లకు అప్లికేషన్లను అందజేయాలని ఆయన కోరారు.

## భీమారం - సూర్యాపేట రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలి

**సిపిఎం పార్టీమండలకార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి**

**వేములపల్లి, ఆగస్టు 11(జనంసాక్షి):**
వేములపల్లి మండల పరిధిలోని భీమవరం - సూర్యాపేట రోడ్డును ప్రజాప్రతినిధులు,అధికారులు గాలికి వదిలి వేశారని, రోడ్డు సమస్యను పరిష్కరించలేని సమయంలో ప్రజా పోరాటాలుతప్పవని సిపిఎంమండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలోని మొల్కపట్నం గ్రామ శివారులో గుంతలమయమైన భీమారం సూర్యాపేట రోడ్డును ఆయన పరిశీలించి రోడ్డుపై భయంకరంగా ఏర్పడిన నీటి గుంటలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం రోడ్డు విస్తరణ పనులుచేపట్టినప్పటికీ నేటివరకు పనులను పూర్తిచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పైన చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.వర్షాకాలం లో వర్షాలకారణంగా గుంతల మయమైన రోడ్డుపై ప్రజలు నడవలేని, బస్సులు తిరగలేని పరిస్థితి భీమవరం సూర్యాపేట రోడ్డు పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం తో ఈ రోడ్డు పూర్తి కాకముందే సదరు కాంట్రాక్టర్ ఇతర ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టి పూర్తి చేయకుండా వాహన దారులను ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నాడన్నారు. కాంట్రాక్టర్ పైన చట్టపరమైన చర్యతీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు ,అధికారులు వెంటనే స్పందించి వేములపల్లి అడ్డ రోడ్డు నుండి భీమారం బ్రిడ్జ్ వరకు తక్షణమే రోడ్డు మా రామచిపనులను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడల అధికారులను , ప్రజాప్రతి నిదులను ఈ రోడ్డు న తిరగనియ్య బోమని ఆయన హెచ్చరించారు. ప్రజల సమస్యలు బాధలు



పట్టించుకోలేని ప్రజాప్రతినిధులు అధికారులు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. రహదారి మరమత్తుల సమస్యను ఈనెల14 లోగా పరిష్కరించని పక్షంలో 17 న మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో లింగయ్య వెంకటరమణ శ్రీహరి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం వెంటనే ఆపాలి

### ఎస్సారెస్పీ కాల్వ ల ద్వారా కాళేశ్వరం నీళ్లు విడుదల చేయాలి : బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా..

**తుంగతుర్తి ఆగస్టు 11 (జనంసాక్షి)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న కనకచర్ల ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే ఆపి ఎస్సారెస్పీ కాలువల ద్వారా కాళేశ్వరం జలాలను తుంగతుర్తి రైతాంగానికి అందించాలని కోరుతూ సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మెయిన్ రోడ్ పై ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య మాట్లాడుతూ గోదావరి.. కృష్ణ.. జలాల్లో తెలంగాణ వాటా కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కన్నెపల్లి వద్ద వద్ద మోటార్లను వెంటనే రన్ చేసి మోటర్లను నడిపి పారుతున్న గోదావరి నీళ్లను ఎస్సారెస్పీ కాలువల ద్వారా తుంగతుర్తి కి ఇవ్వాలి అని అన్నారు ఆంధ్రప్రదేశ్లో లోగోదావరి పై అక్రమంగా నిర్మిస్తున్నబనకచర్లప్రాజెక్ట్ ను వెంటనే ఆపే విధంగా కేంద్ర.. రాష్ట్ర.. ప్రభుత్వాలు చెర్యలు చేపట్టాలని కృష్ణ.. గోదావరి.. జలాల్లో తెలంగాణ వాటాను కాపాడాలి. అని అన్నారు.తుంగతుర్తి ప్రాంతం లో సకాలంలో సరియైన వర్షాలు కురువక పోవడంతో చెరువులు కుంటలలో నీరు పూర్తిగా రాలేదని భూగర్భ



జలాలు అడుగంటి పోయి రైతంగాం ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు . కాంగ్రెస్ మాటలు నమ్మి మోసం జరిగిందని అన్ని వర్గాల ప్రజలు వాపోతున్నారని అన్నారు. ముఖ్య మంత్రి ఎన్ని ఉపాయాలు పన్నిన ప్రజలు నమ్మే స్థితి లో లేరనిఅన్నారు.. అందుకే రానున్న స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు దొంగరి శ్రీనివాస్. తునికి సాయిలు కడారి దాసు. మట్టిపెల్లి వెంకట్. గోపగాని రమేష్. దూదిగాని లింగయ్య. బర్ల సోమన్న. గాజుల యాదగిరి. బూక్య ధర్మ. యాకూ నాయక్. దశరద నాయక్.. పూర్ణ



నాయక్. కొండగడుపుల నాగయ్య.తునికి లక్ష్మి .బోయిని భాస్కర్ గోపగాని వెంకన్న శంకర్ నాయక్.. కళ్యాణ్.. పోలేపాక పరమేష్.. కేశవరెడ్డి.. తూం బిక్షం. అకారపు భాస్కర్.. జటంగి రవి. వెంకట్ నర్సు.. చింతకుంట్ల సురేష్. మనోజ్. షేక్ జూనీ..తో పాటు అన్ని గ్రామాల నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చింతపల్లి, ఆగస్టు 11(జనంసాక్షి)**
చింతపల్లి మండలం గొడుకొండ్ల (మాల్) వద్ద ఏర్పాటు చేసిన చామల ఫీలింగ్స్ స్టేషన్ ను దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని,చామల ఫీలింగ్స్ స్టేషన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన పెట్రోల్, డీజిల్ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, డిసిసి అధ్యక్షులు ఎరుకల వెంకటయ్య గౌడ్,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి,మాజీ జడ్పీటీసీలు హరి నాయక్, వైస్ ఎంపీపీ యాది గౌడ్,మాస భాస్కర్, ఆంగిరేకుల గోవర్ధన్, రియాజ్ పాషా, కొండల్, పెట్రోల్ బంక్ యాజమాన్యులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## వ్యవసాయ పరికరాల పనిముట్ల కొరకు రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానం..!

### దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ ఆగస్టు 15



పి.ఏ.పల్లి,ఆగష్టు 11(జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ యాంత్రీకరణ 2025- 2026 పథకం కింద పి.ఏ.పల్లి మరియు గుడిపల్లి మండలాలకు వివిధ రకాల వ్యవసాయ పరికరాల పనిముట్లు కేటాయించబడినవి అని మండల వ్యవసాయ అధికారి రావుల పాండు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ పరికరాల పనిముట్లు బ్యాటరీ స్ప్రేయర్,పవర్ స్ప్రేయర్,సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్,బండ్ ఫార్మర్,రోటోవేటర్,కల్టివేటర్ క్రేజ్ వీల్స్,పవర్ విడర్,గడ్డి కోత యంత్రం,పవర్ టిల్లర్,గడ్డి కట్టలు కట్టే యంత్రం ఉన్నాయని కావలసిన రైతులు దరఖాస్తు ఫారం జిరాక్స్,భూమి పట్టా పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్,మరియు ఒక పాస్ ఫోటో జతపరిచి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారికి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.దరఖాస్తు చేసుకొనుటకు ఆగస్టు 15 చివరి తేదీ అని తెలిపారు.కావున అర్హులైన రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

## దేవరకొండ కోర్టు ఆవరణలో క్రీడా పోటీలు



దేవరకొండ, ఆగష్టు 11(జనం సాక్షి) దేవరకొండ పట్టణంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదుల బార్ అసోసియేషన్లో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలకు మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్,సీనియర్ సివిల్ జడ్జ్ కె అనిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,ఉత్సాహాన్ని కలిగిస్తాయని,క్రీడా పోటీలు అనేవి మానసిక ఉల్లాసం తో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని,ప్రతి ఒక్కరు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నాయిల ఉమామహేశ్వర్, సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులు, ఏ జి పి నెమ్మికంటి రమా శంకర్, సీనియర్ న్యాయవాది లోహిత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వస్కుల శ్రీనివాసులు, ఉప్పల రమేష్ మాడెం రాములు, వనం జగదీశ్వర్, మొహ్మద్ రియాజుద్దీన్, ఇడం రవికుమార్, కల్చరల్ సెక్రెటరీ వనం పుష్పలత, శ్రీకాంత్, జూనియర్ న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**కొండమల్లేపల్లి, ఆగష్టు 11 (జనంసాక్షి):** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, కళాశాలలో సోమవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రసూల్, ఫార్మసిస్ట్ రమావత్ యాదగిరిల ఆధ్వర్యంలో ఆరోగ్యవంత మైన పిల్లల కోసం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలపై పూర్తిగా విద్యార్థులకు అవగాహన కలిగించి ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రసూల్ మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు ఎటువంటి హాని చేయదని ప్రతి ఆరు నెలలకు ఒకసారి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం వల్ల కడుపులో పెరిగే నట్టలను పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఈ మాత్రల వల్ల పిల్లల్లో వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత బరువు తగ్గడం, కడుపు నొప్పి ఇలాంటి వాటిని నివారించవచ్చు అని అన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు ప్రతి పిల్లలకు మాత్రలు వేసేలా అధికారులు, పిల్లల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. పిల్లలు ఆరుబయట వట్టికాలతో ఆడుకోవడం, మట్టిలో ఆడి చేతులు కడుక్కోకుండా భోజనం చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోవడం వల్ల నులిపురుగులు తయారవుతాయని అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆల్బెండజోల్ మాత్ర బాగా పని చేస్తుందన్నారు. వారి వెంట కేజీబీవీ పాఠశాల కళాశాల సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసమే షీ టీమ్స్




**కోదాడ, ఆగష్టు 11 (జనంసాక్షి):** కోదాడ కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సూర్యాపేట జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల తెలుగు అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా... కోదాడ షీ టీం హెడ్ కానిస్టేబుల్ యం. కవిత పాల్గొని ఆమె మాట్లాడుతూ సమాజంలోని అమ్మాయిలు, మహిళలు సురక్షితంగా ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా వాళ్లలో ఆత్మస్థైర్యాన్ని నింపడం కోసం షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఆమె అన్నారు. అమ్మాయిలను, విద్యార్థినులపై వేధింపులు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించడంజరుగుతుందని, ఈవ్ టీజింగ్ లకు పాల్పడే ఆకుతాయిల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్కు పిలిపించి వారి సమక్షంలోనే కౌన్సిలింగ్ ఇస్తామని, అయినప్పటికీ నేరం చేసి పట్టుబడితే నిర్భయ కేసులు పెడతామని ఆమె హెచ్చరించారు. షీ టీం బృందం నిఘా సూక్ష్మ కెమెరాలతో, సాధారణ దుస్తులతో జనంలో కలిసిపోయి ఆకతాయిలను, వేధింపులకు గురి చేసే వారిని గుర్తిస్తున్నామని అందుకే ఇలాంటి కార్యకలాపాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళల భద్రత కోసం రక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ టీం ప్రతి ఒక్కరికి ఈ నేరాలపై అవగాహన ఉండేలా సదస్సులు, కౌన్సిలింగులు చేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆర్ .పిచ్చిరెడ్డి, షీ టీం బృందం కానిస్టేబుల్ కె.సాయి జ్యోతి, కానిస్టేబుల్ జి. నాగేంద్రబాబులతో పాటుగా అధ్యాపకులు జి. యాదగిరి, వి. బల భీమారావు, ఆర్. రమేష్, పి .రాజేష్, ఎం. రత్నకుమారి, బి. రమేష్ బాబు, జి .వెంకన్న, కె. రామరాజు, జి. రవి కిరణ్, జి .నాగరాజు, ఎస్. గోపికృష్ణ, ఎస్కే. ముస్తఫా, ఈ. నరసింహారెడ్డి, ఎస్. కే. ఆరిఫ్, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్ .చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, టీ.మమత, డి.ఎస్. రావు విద్యార్థులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథలో నాణ్యత లోపం ప్రజలకు శాపం

- మాజీ సీఎం కేసీఆర్ కమిషన్ల కోసమే మిషన్ భగీరథ నిర్వీర్యం
- మసి పూసి మారేడు కాయలా మిషన్ భగీరథ వ్యవహారం
- మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు



**కొండమల్లేపల్లి, ఆగష్టు 11 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో మిషన్ భగీరథ పెద్ద అవినీతి స్కామ్ అని పదేండ్లు కాంట్రాక్టర్లకు దోచి పెట్టేందుకే మాజీ సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని అమలు చేసిండు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్లలో అప్పుల ఊబిలోకి నెట్టాడన్నారు. బిఆర్ఎస్ హయాంలో పదేండ్లు ఎలాంటి అభివృద్ధి జరగలేదని గ్రామాలలో డ్రైనేజీలు, రోడ్లు, తాగునీటి వసతులు సరిగా లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సగానికి పైగా మిషన్ భగీరథలో పాత స్కీమ్ పైపులు, పాత వాటర్ ట్యాంకులు, పాత నల్లాలు, పాత ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను మిషన్ భగీరథ స్కీమ్ లో వాడుకొని కొత్తవి వేసినట్లుగా బిల్లులు పెట్టుకున్నారని విమర్శించారు. మిషన్ భగీరథ పైపుల కంపెనీల కోసమే పెట్టారని ఆ పైపుల కంపెనీలు కేసీఆర్ కుటుంబ సభ్యులవేన న్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ గ్రామంలో కూడా మిషన్ భగీరథ సక్రమంగా లేదని అవగాహన లేకుండా సిసి రోడ్లను తొలగించి అర్హత లేని వారితో మిషన్ భగీరథ పైప్ లైన్ కలెక్షన్లు ఇచ్చారని అన్నారు. మిషన్ భగీరథ పనులు నాణ్యత లోపంతో ప్రజల పాలిట శాపంగా మారాయన్నారు. ప్రజలకు శుద్ధి చేసిన స్వచ్ఛమైన తాగునీరు అందించాలని కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన మిషన్ భగీరథ పనులకు మాజీ సీఎం కేసీఆర్ అనాలోచిత నిర్ణయాలతో తూట్లు పడుతున్నా యని కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. అధి కారులు పర్యవేక్షణలు లేకుండా పర్సెంటేజీల కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కమిషన్ల కక్కుర్తి వలన రాష్ట్ర సంపద ఆవిరి అవడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. మిషన్ భగీరథ పనులు ఎంత మాత్రం నాణ్యత లేకుండా నాసిరకంతో చేశారని ఇటీవల కాలంలో ఎక్కడ పడితే అక్కడ పైపులు లీకేజీ అయి రోడ్ల వెంట నీరు ప్రవహించి ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవడంతో చాలా గ్రామాల్లో మంచినీటి సరఫరా ఆగిపోయింది అన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేసిన నిర్వాకం వలన మాజీ సీఎం కేసీఆర్ చేసిన తప్పులు, అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దాల్సి వస్తుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అహంకార ధోరణి వలన మిషన్ భగీరథ, కాలేశ్వరం ద్వారా వేలకోట్ల ప్రభుత్వ ధనం వృధా అయిందన్నారు. పదేండ్లు కేసీఆర్ చేసింది శూన్యం అని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేకపోయారన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఇండ్లు కట్టించిన ఘనత తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలదే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు, వందలకోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఉచిత సన్న బియ్యం, ఆత్మీయ రైతు భరోసా, ఉచిత రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత రుణాలు, ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీలో భీమా పెంపు, ధరణి లోపాలు సవరించి రైతుల శ్రేయస్సు కోసం భూభారతిని ప్రవేశపెట్టిందన్నారు ప్రతి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, నూతన సిసి రోడ్ల నిర్మాణం, మంచినీటి సరఫరా పథకం, కరెంటు సమస్యలను కాంగ్రెస్ పార్టీ నిధులను మంజూరు చేసింది అన్నారు. కొన్ని గ్రామాలలో పనులు ప్రారంభించాల్సి ఉందని తెలిపారు. అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అని దేశ స్వాతంత్ర్యం మొదలుకొని ఇప్పటివరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ముందుచూపుతో అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. దేవరకొండ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే బాలునాయక్ నిరంతరం పోరాటం చేస్తున్నారని నియోజకవర్గ అభివృద్ధిలో రాజి లేకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్నారని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయం అన్నారు. కొంతమంది అర్హత లేని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం వారి అవివేకం అన్నారు. కాంగ్రెస్ పార్టీ భారతదేశ వ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టిందని, అంతర్జాతీయ విమానాశ్రయాలు మొదలుకొని ఇన్ఫర్మేషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ, జాతీయ రహదారుల నిర్మాణం, ఎంబిబిఎస్, ఎంటెక్, ఐఏఎస్, ఐపిఎస్ లాంటి విద్యా వ్యవస్థలను స్థాపించిందన్నారు. భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ విశేషంగా కృషి చేసిందన్నారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాంధీ నేతృత్వంలో భారతదేశ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## విద్యాభివృద్ధికి నేను సైతం చేయూతలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమవ్వాలి : ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట ఆగస్టు 11, (జనంసాక్షి):** అశ్వారావుపేట శాసనసభ్యులు లిజారె ఆదినారాయణలి నియోజకవర్గంలోని విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు విద్యాభివృద్ధికి నేను సైతం చేయూత కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు అవసరమైన విద్యా సామాగ్రి ఉచితంగా అందిచాలను సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉన్న వారి ద్వారా పలు పాఠశాలల విద్యార్థులకు ఇప్పటికే విద్యాసామాగ్రిని అందజేశారు ఈరోజు అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి కమధాని సుధీర్ 1000 నోట్ పుస్తకాలను ఉచితంగా అందించారు. ఆ పుస్తకాలను పట్వారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ పాఠశాలల విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, ఎంఈఓ కీసరి లక్ష్మీ , అశ్వారావు పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి , రెడ్డిమళ్ల వెంకటేశ్వరరావు , కూరం అర్జున్ , బొల్లికొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తువుల పంపిణీ

**దాతృత్వం చాటుకున్న విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు శీలం నారాయణ రెడ్డి**




**పి.ఏ.పల్లి/గుడిపల్లి,ఆగష్టు 11(జనంసాక్షి)** గుడిపల్లి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడిపల్లి విద్యార్థినీ,విద్యార్థులకు విశ్రాంత వ్యాయామ శీలం నారాయణ రెడ్డి తన సొంత డబ్బులు 45 వేల రూపాయల విలువ చేసే క్రీడా దుస్తువులను మొత్తము 110 మంది విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనయ్య సమక్షంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటే తమ యొక్క జీవిత లక్ష్యాలను సాధించవచ్చు అని విద్యార్థులకు హితబోధ చేశారు.అనంతరం శీలం నారాయణరెడ్డి నీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనయ్య మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో శీలం నారాయణ రెడ్డి కుమారుడు విజయ శేఖర్ రెడ్డి,గుడిపల్లి మాజీ సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి,గ్రామ పెద్దలు బోయ సుధాకర్ రెడ్డి, విద్య కమిటీ చైర్మన్ కొమ్ము బక్కమ్మ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె





**అశ్వారావుపేట ఆగస్టు 11, (జనంసాక్షి):** 38 మంది లబ్ధిదారులకు 13 లక్షల 15 వేల విలువైన చెక్కుల పంపిణీ అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తమ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేశారు ఈరోజు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఎంపికైన 38 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 13 లక్షల 15 వేల విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగామాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు అర్హులైన వారికి ప్రభుత్వం అందించే సహాయం చేరేలా ఎల్లప్పుడు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వాడుకలోకి తెచ్చేలా చర్యలు

✧వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

✧మార్కెటింగ్,మున్సిపల్ అధికారులతో కలిసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పరిశీలన



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను గత ప్రభుత్వం వాడుకలోకి తీసుకురాలేకపోయారని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మార్కెటింగ్, మున్సిపల్ అధికారులతో కలసి పరిశీలించి వాడకంలోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మూడేళ్లుగా వాడకంలో లేదన్నారు.మాజీ సీఎం కేసీఆర్ ప్రారంభించిన తర్వాత కొన్ని రోజులు మాత్రమే నడిపారని, గాలి వెలుతురు సరిగా లేక వ్యాపారులు తిరిగి రోడ్లపైనే తమ వ్యాపారాలను నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ విషయమై మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, మార్కెట్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వాడకంలోకి తేవాలని కోరగా స్పందించిన వారు మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులను సందర్శించాల్సిందిగా ెలిపారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ విషయంలో మార్కెటింగ్ శాఖ మున్సిపాలిటీకి ఇబ్బందులు ఉన్నాయని వాటిని సరిచేసుకొని తగిన చర్యలు తీసుకొని వాడుకలోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.రెండు మూడు రోజుల్లో జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఎస్సీ లక్ష్మణ్ గౌడ్, డిఈ రవికుమార్, మార్కెట్ సెక్రటరీ ఎండి ఫసియోద్దీన్, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, డిఈ కిరణ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### గ్రామాలలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో

# శాంతి భద్రతలను కాపాడాలి

**గ్రామ ప్రజలను అవగాహన కల్పిస్తున్న : కామేపల్లి ఎస్సై సాయి కుమార్**



కామేపల్లి,ఆగస్టు 11 జనం సాక్షి: కామేపల్లి మండల పరిధిలోని గోవింద్రాల గ్రామపంచాయతీలో మంగళవారం ప్రజలకు యువతి యువకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో కామేపల్లి ఎస్సై సాయి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ ప్రజలు ప్రశాంతత వాతావరణంతో ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించాలని.శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత ప్రజలు యువతపై ఉందని వారు అన్నారు రాజకీయ నాయకులు యువకులు గ్రామంలో అల్లర్లు గొడవలు ఒకరిని ఒకరు కొట్టుకోవడం తిట్టుకోవడం సృష్టిస్తే చట్టం తన పని తను చూసుకో పోతుందని వారు యువతను సూచించారు మద్యం తాగి మత్తు పదార్థాలు సేవించి పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి ఆవచనీయ సంఘటనలకు పాల్పడి సృష్టిస్తే ఎంతటి పెద్దవారైనా చట్టానికి లోబడి ఉండాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని వారు తెలిపారు గ్రామాలలో కుడిలిల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలను కోరారు గ్రామంలో దాతలు ఎవరైనా ఉంటే ముందుకొచ్చి మంచి పని కోసం సహకరించాలని వారు అన్నారు యువత చెడు యశనాలకు అలవాట్లకు పాల్పడకుండా మంచి మార్గంలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు అదే విధంగా కొత్త లింగాలలో కూడా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల గురించి గ్రామసభ నిర్మించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రత్నం.పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఆనంద్.సంపత్.కలాం గోవింద్రాల గ్రామ మాజీ సర్పంచ్ భానోత్ రవి,ఆలోత్ శివ,లాకావత్ వీరన్న,గూగులోత్ సురేష్,లంబాడి హక్కుల పోరాట సమితి గ్రామ అధ్యక్షుడు లాకావత్ రాందాస్ నాయక్,బానోత్ హనుమ,హట్కర్ చిన్న, రాంబాబు.హట్కర్ కుమార్.దేవా.మూడ్ బధ్య. లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడా మంగ్యాజీ నాయక్. విను వికాస్.రామ్ చందర్. తదితరులు పాల్గొన్నారు



# ఉత్తమ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి**

## కల్లూరు మండలంలో కోలాహలంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు

**కల్లూరు ఆగస్టు 11(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి,సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలను కల్లూరు మండలం వ్యాప్తంగా గ్రామ గ్రామానకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారంకోలాహలంగా నిర్వహించారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఏఎంసీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగా, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి జన్మదిన వేడుకల కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి ఎన్ఎస్పి క్యాంపస్, ఖాన్ ఖాన్ పేట, అంబేద్కర్ నగర్, యుపిఎస్ రోడ్, శాంతినగర్, కలాలివాడ, జిడిబి పల్లి, వాత్యా నాయక్ తండ, తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, కలర్ పెన్సిల్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పుట్టినరోజు సందర్భంగా ఎలాంటి అంగు ఆర్భాటాలు చేయకుండా పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడేటటువంటి నోట్ పుస్తకాలు ,పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేయటం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉచిత విద్యను అందిస్తుందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం, అంబేద్కర్ నగర్ కాలనీలో, కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్ లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ఫలాలతోనే సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా డాక్టర్ మట్టా రాగమయి విజయం సాధించడం జరిగిందంటూ కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అదేవిధంగా సత్తుపల్లి











ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్ సౌజన్యంతో మండల పరిధిలోని బత్తులపల్లి, కప్పల బంధం, కిష్టయ్య బంజర్, హనుమా తండా, ముచ్చవరం తదితర గ్రామాలతో పాటు కల్లూరు లోని కలాలివాడ, శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెండ్లు పెన్సిళ్లు, ఇతర మెటీరియల్స్లు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్యే రాగమై జన్మదిన వేడుకల కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు స్వీట్లు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కల్లూరు మండల వ్యాప్తంగా జరిగిన ఎమ్మెల్యే రాగమయి జన్మదిన వేడుకల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. లక్కినేని కృష్ణ, భాగం ప్రభాకర్, ఏనుగు సత్యం బాబు, అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఆళ్లకుంట నరసింహారావు, బొల్లం రామారావు , దామాల సురేష్ బాబు, ఖమ్మంపాటి శ్రీనివాసరావు, భైర్ల కాంతారావు, వేము దినాకర్, ఉబ్బన శ్రీను, ఉబ్బన రాంబాబు, ఎస్కే ఉస్మాన్, ఎస్కే తురాబ్ అలీ, పొన్నూరు వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు, బోల్లం శంకర్, కుంచాల వీరయ్య, సయ్యద్ బాజీ, పెద్ద బోయిన శ్రీనివాస రావు, ఉబ్బన బాబురావు, దయాల కిషోర్ దత్తు, రాజబోయిన శ్రీను, కరుణాకర్, బత్తుల రాము, మేకల రవికుమార్, మాడిశెట్టి శ్రీనివాసరావు, ధారావత్ మోహన్ నాయక్, గుగులోతు ప్రసాద్, నోటి కృష్ణారెడ్డి, బానోత్ చందు నాయక్, భానోత్ పంతులు, భూక్య కృష్ణ వై కంటి శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీను, జంగం నరసింహారావు, పుల్లాచారి,బీరవెల్లి మాధవ్, తల్లపు రెడ్డి అనిమిరెడ్డి, , జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, కొర్ర నరసింహ, జంగా పిచ్చి రెడ్డి, శీలం కృష్ణారెడ్డి, కత్తి కృష్ణారెడ్డి, పొదిలి వెంకటేశ్వర్లు, కెవిఆర్ చౌదరి, మాదిరాజు అన్నం రాజు, కొండపల్లి శ్రీమన్నారాయణ, కీసర మోహన్ రెడ్డి, పొట్రుఅర్జున్ రావు, నల్లగట్ల పుల్లయ్య, రేపాకుల రామకృష్ణ, మర్సకట్ల బాలశౌరి, మచ్చ వెంకటేశ్వరరావు, తోటకూర శేషగిరిరావు, బండి వీరబాబు, మాజీ ఎంపీటీసీ కుక్క నాగమ్మ, ఏఎంసి డైరెక్టర్ లింగన్న బోయిన పుల్లారావు, మోకర విజయ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎం ఎల్ ఏ డాక్టర్ మట్టా రాగమయి పుట్టినరోజు వేడుకలు

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ**

పెనుబల్లి, ఆగస్ట్ 11(జనంసాక్షి): సత్తుపల్లి శాసన సభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి పుట్టిన రోజు వేడుకలు సోమవారంపెనుబల్లి మండల వ్యాప్తం గా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలోవి ఎం బంజర్ ఆర్కె ఫంక్షన్ హాల్ లో కేక్ కట్ చేసి రాగమయి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. రాగమయి పుట్టినరోజు సందర్భంగా మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆయా గ్రామాల కాం గ్రెస్ పార్టీ నాయకులు పిల్లలకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేసి స్వీట్లు పంచిపెట్టారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గంగుల మురళి ని పరామర్శించిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**కల్లూరు ఆగస్టు 11(జనంసాక్షి)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్ సోమలింగారెడ్డి ఆసుపత్రి ఏరియాలో నివాసం ఉంటున్న గంగుల మురళిని , కుటుంబ సభ్యులను సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య స్థానిక బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం పరామర్శించారు. ఇటీవల గంగుల మురళి సతీమణి మంగ తాయారు అనారోగ్యంతో ఆకస్మిక మృతి చెందారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య , కల్లూరు మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు, పెనుబల్లి మండల మాజీ జెడ్పిటిసి, చెక్కిలాల మోహన్రావు, పలువురు పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం గంగుల మురళి స్వగృహానికి చేరుకొని మంగతాయారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగుల మురళి తోపాటు, కుమారులు వేణు, సాయి, మల్లిక్ యాదవ్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండా లని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల అంజి, అజ్మీర జమలయ్య, కనగాల వెంకట్రావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపండి

**కల్లూరు ఆగస్టు 11(జనంసాక్షి)..** కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండం జోల్ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు.కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ చౌదరి నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్య కాంత్, ఎంఈఓ పత్తిపాటి నివేదిత తదితరులు మాట్లాడారు. పిల్లల ఆరోగ్యం పై నులిపురుగులు అనేక దుష్ప్రభావాలు కలిగిస్తాయని,



ముఖ్యంగా రక్తహీనత, కడుపునొప్పి, చదువు పైన శ్రద్ధ పెట్టలేకపోవుట వంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు.వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండుసార్లు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. దీనితో పాటు చేతి గోర్లు కత్తిరించు కొనుట,ఆరు బయట మల విసర్జన చేయకపోవడం ,భోజనానికి ముందు, టాయిలెట్ ఉపయోగించిన పిదప చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవ డం, వంటి పనులు చేపట్టినట్లయితే నులిపురుగుల సమస్యను తగ్గిస్తాయనిఅన్నారు. మాత్రలు వేసుకొని పిల్లలకు తిరిగి ఈనెల 18 వ తేదీ వేస్తామని అన్నారు.ఎంఈఓ పత్తిపాటి నివేదిత మాట్లాడుతూ పిల్లల హాజరు శాతాన్ని మెరుగుపరచడంలో డి -వార్మింగ్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నీరజ, పసుమర్తి చందర్రావు, ఆలకుంట నరసింహారావు, గ్రామ పెద్దలు,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, గుండపనేని రామారావు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించాలి

## రైతు సంఘం డిమాండ్



**చంద్రుగొండ, ఆగస్టు 11 (జనంసాక్షి):** అడిగిన ప్రతి రైతుకు యూరియా అందించాల్సిందిగా తెలంగాణ రైతు సంఘం చంద్రుగొండ మండల అధ్యక్షుడు పి. వేణు డిమాండ్ చేశారు. ఈ రోజు ఉదయం మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ వినోద్ కు వినతిపత్రం అందజేశారు. విత్తనాలు నాటే సమయంలో వర్షాలు రాక ఆలస్యం కావడంతో పాటు, వచ్చే దసరాకు పత్తి సేకరణ ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు.

ప్రస్తుతం పత్తి మొక్కల పెరుగుదల సరిగా లేకపోవడమే కాకుండా, మార్కెట్లో ఎరువుల ధరలు ఆకాశానంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రైతులకు యూరియా అందించకుండా కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. తక్షణం ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు స్పందించి అడిగిన ప్రతి రైతుకు యూరియా అందించకపోతే, దశలవారీగా రైతులను సమీకరించి కార్యాలయం ముందు నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు కాకా హనుమంతరావు, కాకా వీరస్వామి, మహిళా రైతులు పాల్గొన్నారు.



# నులిపురుగుల నివారణకు విస్తృత కార్యక్రమం

**చంద్రుగొండ, ఆగస్టు 11 (జనంసాక్షి):** నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 4,544 మంది విద్యార్థినీ విద్యార్థులకు నులిపురుగుల మందులను డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశల సమక్షంలో వేశారు. విద్యార్థులలో నులిపురుగులను ఏకకాలంలో తొలగించే విధంగా అన్ని పాఠశాలల్లో ఒకేసారి మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని డాక్టర్ వెంకటప్రసాద్ తెలిపారు. నులిపురుగులు కడుపులో పెరగటం ద్వారా కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.



## విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### ఎమ్మెల్యే జారే

**చంద్రుగొండ: ఆగస్టు 11 (జనంసాక్షి):** విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రతినిత్యం గమనించాలని అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ సూచించారు. అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులి పురుగుల దినోత్సవం లో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. ఎర్రగుంట వైద్యాధికారిణి ప్రియాంక,ఎంఈఓ ఉండేటి ఆనందకుమార్ ఇన్చార్జి హెచ్ఎం శంకర్ మహదేవన్, కాంగ్రెస్ నాయకులు పరసా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లోజు అయోధ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



**మణుగూరు, ఆగస్టు 11 (జనంసాక్షి):** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ ప్రాంతంలో పేదవానికి కష్టం వస్తే అండగా నిలబడే గొప్ప నాయకుడు కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు,మాజీ ఎంపీపీ ఎదారి రమేష్, సర్పంచ్ బాడిశ సతీష్, నోముల రవి, కొత్తపల్లి సీతారాములు,కణితి సత్యనారాయణ,రంజిత్, సుధాకర్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

## వైద్య అధికారుల నియామక జాబితాపై అభ్యంతరాలుంటే ఆగస్టు 14 లోగా తెలపాలి

### జిల్లా ఆస్పత్రుల ప్రధాన కార్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్

**ఖమ్మం, ఆగస్టు 11(జనంసాక్షి)** తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఖమ్మం జిల్లా పరిధిలోని ఆస్పత్రులలో వైద్యాధికారుల పోస్టులకు నిర్వహించిన ఇంటర్వ్యూ కు సంబంధించిన ఒప్పంద ఉద్యోగ నియామక ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 14 లోగా తెలపాలని జిల్లా ఆస్పత్రుల ప్రధాన కార్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ కే. రాజశేఖర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6న తెలంగాణ వైద్య విధాన పరిషత్, ఖమ్మం జిల్లా పరిధిలోని ఆసుపత్రులలో గైనకాలజీ, అనస్థీషియా, ఆప్తాల్మాలజీ, ఇఎన్టి, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులకు కాంట్రాక్ట్ పద్ధతిన నియమించుటకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ నిర్వహించినట్లు, అట్టి పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ ను https://khammam.telangana.gov.in వెబ్సైట్ నందు ప్రదర్శించడం జరిగిందని, అట్టి జాబితాపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 2 నెంబర్ లో గల జిల్లా సూపరింటెండెంట్ జిల్లా ఆస్పత్రుల ప్రధాన కార్యాలయంలో సమర్పించాలని డాక్టర్ కే రాజశేఖర్ గౌడ్ తెలిపారు.

## ఈ నెల 13న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 13న బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల అధ్యక్ష , కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ కంటి హాస్పిటల్,సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే ఈ కంటి వైద్య శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు చెప్పారు.పెన్షనర్లు, ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**తుంగతుర్తి ఆగస్టు 11 (జనంసాక్షి)** రావుల పెల్లి ప్రాథమిక సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దే సందర్భంగా సోమవారం,మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో,జూనియర్ కాలేజ్ లోని 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండ ల్ 400 mgమాత్రల పంపిణీ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరువ్యక్తి గత పరిసరాల పరిశుభ్రత పాటించా లని, మల విసర్జన వెళ్లి వచ్చిన తరువాత, భోజనం చేసే సమయంలో చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, అన్నారుఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె రవికుమార్,ఆరోగ్య సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత పేదలపై పిడి కేసులు వెంటనే రద్దు చేయాలి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రదర్శన..




**దమ్మపేట ఆగస్టు 11 (జనంసాక్షి):** దమ్మపేట మండలం నాగుపల్లి భూదాన భూమిలోకి వెళ్లారనే నెపంతో ఆదివాసి దళిత పేదలపై ఫారెస్ట్ అధికారులు నమోదు చేసిన పిడి కేసులను రద్దు చేయాలని కోరుతూ దమ్మపేట మండల కేంద్రంలో న్యూడెమోక్రసీ ప్రదర్శన నిర్వహించారు.దమ్మపేట మండలం భుగ్గపాడు గ్రామంలో లో గల 454 సర్వే నెంబర్ భూదాన్ భూమిలోకి ఆదివాసి దళితులపై ఫారెస్ట్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దాడులు చేసి పిడి యాక్ట్ లు నమోదు చేయడానికి తీవ్రంగా ఖండించారు.అనంతరం మండల తహసిల్దార్ కి,ఫారెస్ట్ ఆఫీసు నందు వినతి పత్రాలు సమర్పించారు.ఎమ్మార్వో ఆఫీస్ ముందు జరిగిన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ మహిళలు దళితులు పేదలపై దాడి చేసిన ఫారెస్ట్ వారిపై చర్యలు తీసుకోవాలని భూదాన బోర్డు కంట్రోల్లో ఉన్న భూమిని పేద ప్రజలకు పంచాలని తెలియజేస్తున్నాం ఎన్నో సంవత్సరాలుగా ఈ భూమిపై అనేక రకాల కరపత్రాలు ప్రజాభిప్రాయ సేకరణ తహసిల్దార్లకు వినతి పత్రం దశల వారి ఆందోళనలు చేస్తున్నామని.ఇన్ని రోజులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అకస్మాత్తుగా సాగులోకి వెళ్ళిన ఆదివాసి దళిత మహిళలపై ఫారెస్ట్ వారు దాడులు చేసి ఇంట్లో సామాగ్రిని ఎత్తుకెళ్లి తిరిగి వారిపై పిడి కేసులు నమోదు చేయడానికి ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఖండించాలని కోరారు.తక్షణమే 454 సర్వే నెంబర్లు ఉన్న భూమిని 350 ఎకరాలు పైగా పేద ప్రజలకు పంచాలని అది పంచేవరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె సీతారామయ్య,ఎస్ కే ఉమర్, దమ్మపేట ములకలపల్లి దమ్మపేట మండల కార్యదర్శి కుంజ కృష్ణ,నాయకులు ఆదినారాయణ, రాఘవులు,నాగరాజు,పామర్తి లక్ష్మయ్య,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పరకాల లక్ష్మి,దళితపేదలు,పాల్గొన్నారు.



# బాటిల్ లో పెట్రోల్ పోయరాదు అమ్మ రాదు

## మాచన రఘునందన్

**చింతపల్లి, ఆగస్టు 11(జనంసాక్షి)**
పెట్రోల్, డీజిల్ ను విడిగా బాటిల్లలో పట్టడము అని పెట్రోల్ బంక్ ల్లో బోర్డు కు పెట్టాలని, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన. రఘునందన్ స్పష్టం చేశారు. సోమవారం నాడు ఆయన మాల్ లో మాట్లాడుతూ కొందరు వినియోగదారులకు పెట్రోల్ ను బాటిళ్లలో పట్టుకు పోవడం పరిపాటి గా మారిందని అన్నారు. ఆయా పెట్రోల్ బంక్ ల్లో సైతం ఎక్కడ కూడా పెట్రోల్ ను బాటిళ్లలో పట్టము ప్రభుత్వ నిబంధన ప్రకారం లూస్ సేల్స్ నిషేధం" అని బోర్డులు సైతం లేక పోవడం విడ్డూరం అని రఘునందన్ ఎద్దేవా చేశారు.పెట్రోల్ ను బాటిళ్లలో పట్టి ఇస్తే..ఒక వేళ ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే ఎవరు బాధ్యులు అని రఘునందన్ ప్రశ్నించారు.ఇక మీదట పెట్రోల్ బంక్ ల కు అనుమతి ఇచ్చే సందర్భం లో నే.. "నో లూస్ సేల్స్" అని వినియోగదారులకు కనపడేలా బోర్డు లు పెట్టాలని సూచిస్తామని చెప్పారు.ప్లాస్టిక్ బాటిల్స్ లేదా క్యాన్ లలో పెట్రోల్ పోసినట్లైతే బంక్ యజమానులపై చట్టపరమైన చర్యలు




తీసుకుంటామన్నారు. అన్నారు.

# మార్కెట్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాం

పనులు చేసుకునేలా అవకాశం కల్పించాలని జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విన్నవించినట్లు తెలిపారు.త్వరలో ఈ అంశంపై సానుకూల సమాచారం రానున్నట్లు తెలిపారు.యార్డులో పనిచేస్తున్న మహిళలకు మరుగుదొడ్లు, కార్మికులకు విశ్రాంతి గదులను ఏర్పాటు చేసేందుకు పాలకవర్గం తీర్మానం చేసినట్లు చెప్పారు.దడువాయిలకు గుర్తింపు కార్డులు అందజేసే విషయంపై త్వరలోనే కమిటీ నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అనంతరం మార్కెట్ యార్డులో పనిచేస్తున్న 875 మంది కార్మికులకు దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మార్కెట్ కార్యదర్శి ఫసియోద్దీన్ ముక్రం, మార్కెట్ డైరెక్టర్లు ధారవత్ వీరన్న నాయక్, ఆర్తి కేశవులు, దాసరి తిరుమలరావు, మెడిమేలపు దామోదర్ రెడ్డి, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, గోపగాని పెద్ద వెంకన్న, చిన్నోజు నర్సింహ రావు, అబ్దుల్ కరీం, వుప్పల సత్యనారాయణ, మార్కెట్ సిబ్బంది, దాడువాయిలు, హమాలీలను, అడితి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి బాలుడుని తప్పనిసరిగా స్కూల్ కి పంపాలి

**చౌటుప్పల్ ఆగస్ట్ 11 (జనంసాక్షి)**
ప్రతి బాలుడిని తప్పనిసరిగా స్కూలుకు పంపాలని కుంట్ల గూడెం ప్రాథమిక పాఠశాల ప్రినిసిపాల్ ఎండి ముజీబ్ అహ్మద్ అన్నారు. బీహార్, ఝార?ండ్, చతిస్గడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వలస కార్మికుల పిల్లలను సోమవారం స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ప్రతి బాలుడి భవిష్యత్తు విద్య ద్వారానే మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ పి జంగా చారి, స్కోప్ సోషల్ మొటిలైజర్ బి నరసింహ రాజు పాల్గొన్నారు.



## కోతులగుంపుతో తెగిన రైల్వే విద్యుత్ తీగ

### గంటన్నర నిలిచిన కాకతీయ ఎక్స్‌ప్రెస్

**కారేపల్లి, అగష్టు 11 (జనంసాక్షి) :**
కారేపల్లి రైల్వే జంక్షన్‌లో కోతుల గుంపు సోమవారం భీభత్సం సృష్టించాయి. కోతులు కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని క్యాబిన్ వద్ద రైల్వే విద్యుత్ లైన్‌పై గెంతుతూ ఆటలాడాయి. ఒక కోతి విద్యుత్ తీగకు తాకటంతో దానికి విద్యుద్ఘాతం తలిగి పెద్ద శబ్దం వచ్చి అక్కడే మృతి చెందింది. ఆదే సమయంలో విద్యుత్ వైరు కూడా తెగి కిందకు వేలాడింది. విద్యుత్ వైరు తెగిన విషయం గమనించిన రైల్వే అధికారులు ఆదే సమయంలో కొత్తగూడెం నుండి సికింద్రబాద్ వెళ్తున్న కాకతీయ ఎక్స్‌ప్రెస్ ను స్టేషన్‌లో నిలిపివేశారు. రైల్వే లైన్ మరమ్మత్తులు చేసిన అనంతరం గంటన్నర తర్వాత కాకతీయ కు అధికారులు క్లియరెన్స్ ఇచ్చారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు 42శాతంను అడ్డుకున్న బిజెపి కి పుట్టగతులు ఉండవు : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**మర్రిగూడ, ఆగస్టు 11(జనంసాక్షి)**
బీసీ రిజర్వేషన్ బిల్లును 42శాతం ను అడ్డుకున్న బిజెపి కి... పుట్టగతులు ఉండవు అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లుని అన్ని రాజకీయ పార్టీలు సమర్థించినవి కానీ ముస్లిం పేరుతో బిజెపి ఈ బిల్లును అడ్డుకోవడం బీసీలకు తీవ్ర మైన ద్రోహం చేస్తుందని అన్నారు. అనేక రాష్ట్రాలలో బిజెపి ముస్లింల కు రిజర్వేషన్ లు ఇస్తున్న నేపథ్యంలో ఈ రాష్ట్రంలో బీసీ పేరుతో అడ్డుకోవడం సరైనది కాదు. తరతరాలుగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా బీసీలు నష్టపోతారు. అత్యధిక జనాభా గల బిసిలు ఉన్న రాష్ట్రం. ఈ రాష్ట్రంలో బండి సంజయ్ కిషన్ రెడ్డి లు బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు బీజేపీ పార్టీ ఈ 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఎత్తివేయాలని పెద్ద ఎత్తున ప్రయత్నిస్తున్నారు. ఇలాగనే బిజెపి అవలంబిస్తే బీసీలు ఎస్సీలు ఎస్టీలు గ్రామాలలో అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలకు ఎలాంటి షరతులు లేకుండా బిల్లులు ఇవ్వాలని అన్నారు. గ్రామాలలో ఇంకా లబ్ధిదారులు ఇంకా లబ్ధిదారులు ఉన్నారని వారికి కూడా ఇండ్ల మంజూరు ఇవ్వాలని ఇసుక అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల పక్షం రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎరుకుల నిరంజన్, ఆకుల రఘుమయ్య, జక్కల అంజయ్య, లోపంగి రవి, మదగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# విద్యాలయాల్లో నులిపురుగు నివారణ మాత్రలను పంపిణి



**కారేపల్లి, అగష్టు11(జనంసాక్షి) :**
కారేపల్లి మండలంలోని విద్యాలయాలలో సోమవారం నులిపురుగు నివారణ మాత్రలను పంపిణి చేశారు. కారేపల్లి మోడల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, మండల వైద్యాధికారి బీ.సురేష్ లు అల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగులు ఎదిగి పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. చేతులు తప్పని సరిగా శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్‌రావు, పీఆర్ ఏఈ రాజశేఖర్, వైల్త్ సూపర్‌వైజర్ సూర్యం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ❑స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- ❑ప్రజావాణి ఆర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి
- ❑జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబంధించి 21 దరఖాస్తులు, ఎంపిడిఓలకు 10 దరఖాస్తులు, మున్సిపల్ కమిషనర్లకు 3 దరఖాస్తులు, మిగిలిన 15 దరఖాస్తులు వివిధ శాఖలకి సంబంధించి వచ్చాయని, మొత్తం 49 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించుటకి సంబంధిత అధికారులకి పంపటం జరిగిందని, అధికారులు ప్రజావాణి ఆర్జీలు వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు,డిఎఫ్ఓ సతీష్ కుమార్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, డిఈఓ అశోక్,సంక్షేమ అధికారులు శంకర్, దయానందరాణి, శ్రీనివాస్ నాయక్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాశ్మీర్ లోయ ప్రమాదంలో ఆర్మీ జవాన్ మృతి

## సూర్యతండా లో విషాదచ్ఛాయలు

**కారేపల్లి, అగష్టు 11 (జనంసాక్షి) :**
కాశ్మీర్ లోయ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న ఆర్మీజవాన్ ట్రక్‌కు సోమవారం ప్రమాదం జరిగి ఆర్మీ జవాన్లు మృతి చెందారు. ఈ ప్రమాదంలో కారేపల్లి మండలం సూర్యతండాకు చెందిన ఆర్మీజవాన్ బానోత్ అనిల్ (30) మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విధులలో భాగంగా గస్తీ నిర్వహించే ప్రాంతానికి ఆర్మీ ట్రక్‌లో వెళు _న్నారు. ప్రమాదావశాత్తు ట్రక్ లోయ లో పడిపోవటంతో బానోత్



అనిల్ గల్లంతు అయ్యాడు. దీనికి సంబంధించి ఆర్మీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. మృతునికి భార్య రేణుక, 8 నెలల కుమారుడు ఉన్నాడు. బానోత్ అనిల్ మృతితో సూర్యతండాలో విషాదచ్ఛాయలు నెలకొన్నాయి.

# ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

◆ ఆలయ ప్రాంగణాలలో రాజకీయ, సామాజిక, ఆధ్యాత్మిక ఫ్లెక్సీలకు అనుమతి లేదు

◆ జాతరలో డిజేల నిర్వహణకు పూర్తి నిషేదం ◆ హుజూర్ నగర్ సిఐ చరమందరాజు

**హుజూర్ నగర్ ఆగస్టు 11 (జనంసాక్షి):** పట్టణంలో వచ్చే ఆదివారం జరగనున్న ముత్యాలమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి పట్టణ ప్రజలంతా సహకరించాలని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు కోరారు. సోమవారం పట్టణంలోని సిఐ కార్యాలయంలో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో జరిగిన సమావేశంలో సిఐ చరమందరాజు మాట్లాడుతూ ఈ నెల 17, 18 తేదీలలో జరుగు ముత్యాలమ్మ జాతర, 21 వ తేదీన జరగనున్న కనదుర్గమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా..గత ఏడాది మాదిరిగా ప్రణాళిక బద్ధంగా జాతర నిర్వహించాలని సూచించారు. అదే విధంగా రెండు ముత్యాలమ్మ ఆలయాలు, కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణాలలో ఎటువంటి రాజకీయ, సామాజిక, ఆధ్యాత్మిక సంబందింత ఫ్లెక్సీలు పెట్టరాదని తెలిపారు. జాతరలో డిజేలకు అనుమతి లేదని అన్నారు. జాతరకూ కావలసిన బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమం లో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు కంచర్ల అరవింద్ రెడ్డి, పశ్య శ్రీనివాస్ రెడ్డి, బెల్లంకొండ అమర్, పండ్ల నాగరాజు, సాయిరాం గౌడ్, పేరా నరసింహ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు బీమా పథకములో నమోదుకై ఈనెల 13 వరకు అవకాశం

### ఏవో అమరేందర్ గౌడ్..

**కనగల్, ఆగస్టు 11 (జనం సాక్షి)** జూన్ 5,2025, వరకు పట్టాదార్ పాస్ పుస్తకం పొందిన ప్రతి రైతు రైతు బీమా పథకంలో నమోదు చేసుకోవడానికి ఈనెల 13 వరకు చివరి అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్ తెలిపారు. రైతు బీమా పథకంలో నమోదు కావడానికి ఎలాంటి రుసుము చెల్లించనవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వమే రైతు పేరున బీమా డబ్బులు చెల్లించడం జరుగుతుందని గుర్తు చేశారు. రైతు ప్రమాదవశాత్తు మరణించినట్లయితే 5 లక్షల రూపాయలు ప్రభుత్వం రైతు కుటుంబానికి అందజేస్తుందని దీని ద్వారా రైతు కుటుంబానికి ఆసరాగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. రైతు తమ యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని జిరాక్స్ కాపీలను దరఖాస్తు వెంట జతపరిచి వాటిని క్రమ పద్ధతిలో పూరించి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) లకు కనగల్లు మండల కేంద్రంలోని రైతు వేదిక లో స్వయంగా అందజేయాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండి 59 సంవత్సరాలు వరకు ఉన్న ప్రతి రైతు బీమాలో అర్హులని తెలియజేశారు.



## పేదల పక్షాన నిలబడేది ఎర్రజెండా మాత్రమే

**చౌటుప్పల్ ఆగస్ట్ 11 (జనంసాక్షి)** పేదల పక్షాన నిలబడేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. ఈ నెల 19 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో జరగనున్న సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సిపిఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ అప్పటి నుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన నిలబడి నిరంతర పోరాటం చేస్తూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు.

ప్రపంచంలో అత్యధిక కార్మికులు కలిగిన పార్టీ సిపిఐ అని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగు, త్రాగు నీటి కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐకే ఉందని గుర్తుచేశారు. రాబోయే రాష్ట్ర మహాసభల్లో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ పోరాట కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కలకొండ సంజీవ, నాయకులు బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్, రోండీ నరసింహ, బోయ అంకులు, దాసరి అంజయ్య, నీల బిక్షపతి, బెదరకోట యాదయ్య, దాసరి యాదయ్య, ఉబ్బు దర్శన్, దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులకు అడ్డా చెర్వుపల్లి ప్రభుత్వ పాఠశాల



మాడ్గులపల్లి ఆగస్టు 11(జనంసాక్షి): విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి భావి భారత పౌరులుగా తీర్చి దిద్దే చదువుల గుడి లాంటి ప్రభుత్వ పాఠశాల ప్రతిరోజు రాత్రి వేళల్లో మందుబాబులు మద్యం సేవించేందుకు అడ్డగా మారింది. మాడ్గులపల్లి మండలం చెర్వుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను గ్రామానికి చెందిన కొందరు సాంఘిక శక్తులు ప్రతిరోజు మద్యం సేవించేందుకు అడ్డంగా మార్చారు. మద్యం సేవించడమేకాకుండా తాగిన మద్యం సీసాలను పగలగొట్టి పాఠశాలను తాగుబోతులకు అడ్డాగా మారుస్తున్నారు. తాగుబోతుల నిర్వాకంతో సరస్వతి నిలయం కాస్తా నిషాలయంగా మారింది. తాగిన మత్తులో అసాంఘిక శక్తులు పాఠశాల కిటికీలు తలుపులను ధ్వంసం చేస్తున్నప్పటికీ సంబంధిత ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు ,స్థానిక ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోకపోవటంతో మందు బాబులకు ఆడింది ఆట పాడింది పాటగా పాఠశాల మారుతుంది పూర్తి వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం లోని చెర్వుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసాంఘిక శక్తులకు అడ్డగా మారింది సరస్వతి నియంగా భావించాల్సిన పాఠశాలలో మందుబాబులు యదేచ్ఛగా మద్యం సేవించడం కాకుండా మద్యం మత్తులో విధ్వంసం సృష్టించారు. ఆదివారం సెలవు కావడంతో తిరిగి సోమవారం పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు, విద్యార్థులు అక్కడికి పరిస్థితులను చూసి అవాక్కయ్యారు. పాఠశాలలో మద్యం సేవించి తాగిన ఖాళీ సీసాలు, నిషేధిత గుట్కా ప్యాకెట్లు. తరగతి గదుల ముందు పడేశారు, అంతేకాకుండా మద్యం మత్తులో ఖాళీగా ఉన్న తరగతి గదులలో మూత్ర విసర్జన చేస్తున్నారు, సెలవులు వచ్చిన ప్రతిసారి ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నామని , ఉపాధ్యాయులు విద్యార్థులు ఆందోళన చెంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల ఆవరణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రాత్రి సమయంలో పోలీస్ పెట్రోలింగ్ చేయాలని గ్రామస్తులను విద్యార్థులు కోరుకుంటున్నారు.

## ఈ నెల 15న తిరంగా ర్యాలీ నిర్వహించాలి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): బీజేపీ సూర్యాపేట నియోజకవర్గ శక్తి కేంద్ర ఇన్చార్జ్ ల సమావేశం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాకిస్తాన్ పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా ప్రతి పోలింగ్ బూత్ లో తమ ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని అన్నారు. ఆగస్టు15న స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రతి పోలింగ్ బూత్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం నియోజకవర్గ కేంద్రంలో తిరంగా యాత్ర నిర్వహించాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కీషన్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, జిల్లా సీనియర్ నాయకులు రంగరాజు రుక్మారావు, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

### ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు







**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** 1 నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు.సోమవారం బాలెంల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల రక్తహీనత రాకుండా పిల్లలలో మెరుగైన మానసిక, శారీరక అభివృద్ధికి తొడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం అన్ని గవర్నమెంట్, ప్రైవేట్, అంగన్వాడీ స్కూల్స్ లలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దగ్గరలోని పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 204578 మందికి ఆల్బెండజోల్‌మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. ఎవరైనా మాత్రలు వేసుకోకపోతే ఈ నెల 18న వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యధికారి డాక్టర్ చంద్రశేఖర్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కోటి రత్నం, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నీల, స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ, కాసరాబాద్ వైద్యధికారి డాక్టర్ స్రవంతి, బాలెంల పల్లెదావఖాన వైద్యులు డాక్టర్ మణిరత్నం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ధనమ్మ, పిహెచ్ఎన్ సైదమ్మ, హెచ్ఎస్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మూడో వార్డులో వన మహోత్సవ కార్యక్రమం



**హుజూర్ నగర్, ఆగస్టు 11 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో మూడో వార్డులో మొక్కలు పంపిణీ చేశారు. ఇంటికొక మొక్కని నాటి భవిష్యత్తు తరాలకి నీడనందిస్తూ... పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు ఆఫీసర్ అశోక్, ఆర్ పి మంజుల, మున్సిపాలిటీ ఉద్యోగులు విజయ్, జవాన్ వెంకటేశ్వర్లు, వార్డు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.